

పద్మిని పిక్చర్స్ సమర్పించు
పిల్లలు తెచ్చిన
చల్లని రాజ్యం

పద్మినీ పిక్చర్సు

బి. ఆర్. పంతులు సమర్పించు

నటికర్ తిలకం శివాజీ గణేశన్

గౌరవనటుడుగా నటించు

పిల్లలు తెచ్చిన చల్లని రాజ్యం

నిర్మాత, దర్శకుడు:- బి. ఆర్. పంతులు

నటులు :

రాజనాల, బి. ఆర్. పంతులు, రమణారెడ్డి, బాలకృష్ణ,
మిక్కిలినేని, ఏ. వి. సుబ్బారావు [జూనియర్]
మాస్టరు గోపి, మాస్టరు వెంకటేశం

మరియు

సత్యం, డి. ఆర్. రెడ్డి, ఎమ్. ఎస్. రావు, శ్రీనివాసన్, మణి
అయ్యరు, కరుప్పయ్యా, ఆంజనేయులు, లక్ష్మయ్యా చౌదరి.

నటీమణులు :

ఎమ్. వి. రాజమ్మ, కాంచన, సుశీల, లక్ష్మి, బేబీ లక్ష్మి,
బేబీ సుమ, బేబి విమల, సరస్వతమ్మ.

కథ	-	దాదా మిరాసి
మాటలు	-	డి. వి. నరసరాజు
పాటలు	-	సముద్రాల, కొసరాజు
సంగీతం	-	టి. జి. లింగప్ప
సహాయకుడు	-	ముత్తు

పిల్లలు తెచ్చిన చల్లని రాజ్యం

(కథా సంగ్రహం)

అనగా అనగా మాయాపురి అనే మహానగరం. ఆ నగరానికి ప్రభువు గుణసేనుడు. ప్రభుత్వం ప్రజలకోసమేననీ, సర్వాధికారం ప్రజలదేనని నమ్మిన గుణసేనుడు అధికారాన్ని ప్రజలపరం చేసి, ప్రజాప్రతినిధులతో ప్రభుత్వం నడపాలని నిశ్చయిస్తాడు.

కాని అతని మంత్రి మహాసేనునికి అది నచ్చదు. సేనాపతినీ, మరొక భృత్యుడు దయాళుని లోబరచుకొని కుట్రపన్నుతాడు. దయాళుడు ప్రేలుడుమందు తయారుచేయడంలో నిపుణుడు. గుణసేనుడు ప్రజాసమక్షంలో ఉపన్యసిస్తున్నప్పుడు - ప్రేలుడుమందు పేలుతుంది. గుణసేనుడు అతని భార్య గుణవతి - యిద్దరూ కనబడకుండా ఎక్కడికో ఎగిరిపోతారు.

గుణసేనుడు మరణించాడనే నమ్మకంతో మహాసేనుడు మాయాపురీ సింహాసనం ఆక్రమిస్తాడు. సేనాధిపతి మంత్రి అవుతాడు. దయాళునికి తహశీల్దారు పదవి దక్కుతుంది.

ఇందులో ఏదో మోసం వున్నదని అనుమానించి, ఎదిరించినవారిని మహాసేనుడు కారాగారంలో పారవేస్తాడు. వారిలో ఒకడు స్వామీజీ! అతడు ఎలాగో ఖైదునుంచి తప్పించుకుని అజ్ఞాతంగా తిరుగుతుంటాడు.

ఒకనాడు ఒక అరణ్యప్రాంతంలో గుణవతి స్వామిజీకి కనిపిస్తుంది. స్వామీజీ ఆమెను తన సేవాగ్రామానికి తీసుకువస్తాడు. ఆమె ప్రేమ వుంగరం చూచి ఆమె రాణి అని గుర్తిస్తాడు. ఆమె తన కథ చెబుతుంది.

తన భర్త శాపగ్రస్తుడై మామిడిచెట్టుగా మారిపోయాడనీ, తన కడుపున పుట్టబోయే బిడ్డ పదేళ్లవాడైన తరువాత, తన భర్త మళ్ళీ మానవరూపం పొందగలడనీ చెబుతుంది.

నవమాసాలు నిండిన తరువాత గుణవతికి ఒక కుమారుడు కలుగుతాడు. స్వామీజీ అతనికి విజయసింహుడని నామకరణం చేస్తాడు.

ఇది యిలా వుండగా - దయాళునికి యిద్దరు భార్యలలో ఒకామెకు ఆడపిల్ల కలుగుతుంది. ఆమెకు కాంచన అని పేరు పెడతారు.

ఇలా తొమ్మిదిసంవత్సరాలు గడుస్తాయి. విజయసింహునికి పదోఏడు వస్తుంది. అతని వయసు గుర్తుంచుకోవడానికి గుణవతి చేతిమీద వాతలు వేసుకుంటూండగా - విజయుడు 'ఏమిటది' అని అడుగుతాడు. అప్పుడు

గుణవతి చెబుతుంది. ఈ యేడు సంక్రాంతి పండుగనాడు నీ కోక రహస్యం చెబుతానని.

దయాళుని కుమార్తె కాంచన, విజయుడు, స్నేహితులవుతారు.

మహాసేనుని కుమార్తె లలిత పల్లకీలో పోతుంటే, విజయుడు బాణంతో ఆమె కిరీటాన్ని ఎగురగొడతాడు. భటులు అతన్ని పట్టుకుని రాజువద్దకు తీసుకుపోతారు. కాని విజయుడు భయపడకుండా రాజును, అతని అక్రమపరిపాలననీ తీవ్రంగా ఖండిస్తాడు. రాజు మహాసేనునికి కోపం వచ్చి అతన్ని కారాగారంలో పారవేయమని ఆజ్ఞాపిస్తాడు. విజయుణ్ణి చెర సాలలో పారవేస్తారు.

రాజకుమారి లలిత అతనికి పాలు,పండ్లు తెస్తుంది. ఆరోజు సంక్రాంతి పండుగ అని చెబుతుంది. విజయునికి తన తల్లి ఏదో రహస్యం చెబుతున్న సంగతి జ్ఞప్తికి వస్తుంది. పోవాలని తొందరపడతాడు. లలిత సహాయంతో అతను చెరసాలనుంచి తప్పించుకుంటాడు.

అంతకుముందే గుణవతి విజయునికోసం వెతుకుతుంది. కనబడక ఆందోళన పడుతుంది. చెరసాలనుంచి తప్పించుకున్న విజయుడు తల్లివద్దకు వస్తాడు. కాని అప్పటికి సూర్యాస్తమయం అయిపోతుంది. గుణవతి తను చెప్పవలసిన రహస్యం మరచిపోతుంది. అందరూ విచారగ్రస్తులవుతారు. అప్పుడు సుందరి అనే కళింగసుందరి ఒక వుపాయం చెబుతుంది. పోయిన జ్ఞాపకశక్తి మళ్ళీ తిరిగివచ్చే వుపాయం తనతల్లికి తెలుసునని చెబుతుంది. అదేమిటో కనుక్కొని వస్తామని విజయుడు తనమిత్రుడు మేధావితోనూ, అతని ప్రేయసి సుందరితోనూ బయలుదేరిపోతారు.

సుందరి తల్లివద్దకు పోతారు. చంద్రమండలంలో ఒక రాణి వున్నదనీ, ఆమెవద్ద సకలార్థసాధకచింతామణి వున్నదనీ, దానికి అనేకశక్తు లున్నవనీ ఆమె చెబుతుంది. చంద్రమండలానికి పోవడమెలా ?

ఆ గ్రామానికి దగ్గరలో ఒక విజ్ఞాని చంద్రమండలానికి పోయే విమానం కనిపెట్టాడు ఆ విమానంలో చంద్రమండలానికి పోవడానికి మానవులెవరూ ముందుకు రావడంలేదు. విజయుడు, మేధావి 'మేం పోతాం' అని ముందుకు వస్తారు. విజ్ఞాని వాళ్ళనిద్దరినీ విమానంలో చంద్ర మండలానికి పంపుతారు.

విజయుడు, మేధావి చంద్రమండలం చేరి, అక్కడ నిత్యకన్నెల దీవికి రాణియైన సత్యకన్నెను నృత్యకళలలో ఓడించి, ఆమె వద్దనున్న చింతామణిని బహుమతిగా తెస్తారు. భూమండలానికి తిరిగివస్తారు.

వాళ్లు వచ్చేలోపల గ్రామస్థులు తొందరపడి విజ్ఞానిపై తిరగబడతారు. అన్యాయంగా యిద్దరు ప్రాణాలను బలిగొన్నాడనే కోపంతో విజ్ఞానిని రాళ్లతో కొట్టి చంపుతారు. విజయుడు వారి మూర్ఖత్వానికి నిందిసాడు.

ఇది యిలా వుండగా - అక్కడ గుణవతి మహాసేనుని చేతిలో చిక్కుకుంటుంది. ఆమెను గుర్తించిన మహాసేనుడు ఆమె భర్త జాడ చెప్పమని నిర్బంధిసాడు. ఆమె చెప్పదు. ఆమెకొడుకును తెచ్చి ఆమె కళ్లముందు చిత్రహింస చేస్తేగాని చెప్పదని - నిశ్చయించి - ఆమెకొడుకును తీసుకు రమ్మని మహాసేనుడు ఆజ్ఞాపిస్తాడు. అంతవరకు ఆమెను చెరసాలలో పారవేయిస్తాడు.

విజయుడు తిరిగివచ్చి, తన తల్లిని కానక దుఃఖిస్తాడు. కాంచన అతనికి జరిగిన సంగతి చెబుతుంది. ఇంతలో భటులువచ్చి - గుణవతి కుమారుడెవరు అని అడుగుతారు. విజయుని రక్షించుటకొరకు - పిల్లలందరూ 'నేనంటే నేన'ని ముందుకు వస్తారు. అందులో ఎవరు గుణవతికొడుకో తెలియక భటులు అందర్నీ లాక్కెడతారు.

రాజు అడుగుతాడు 'మీలో గుణవతి కొడుకు ఎవరు' అని మళ్లీ అదే సమాధానం. గుణవతిని తీసుకొస్తే - ఆ తల్లికళ్లే ఆమె బిడ్డను పట్టి యివ్వగలవని చెబుతాడు మంత్రి! వెంటనే గుణవతిని లాక్కురమ్మని ఆజ్ఞాపిస్తాడు రాజు. ఈ మాటలు చెరసాలలో నుంచి విన్న గుణవతి - తనబిడ్డకు రానున్న ఆపదగ్రహించి - రెండుకళ్లూ పొడుచుకుంటుంది. ఆ విషయంవిన్న రాజు నిరాశచెందుతాడు. కాని కళ్ళు పోయినగుణవతిని దర్బారుకు తేగానే, విజయుడు దుఃఖం ఆపుకోలేక 'అమ్మా' అని వెళ్ళి తల్లిని కావిలించుకుంటాడు. రాణిని, అతని కొడుకును పట్టుకున్నాననే గర్వంతో పొంగిపోతాడు రాజు. వాళ్లనిద్దరినీ మొసళ్లకు వెయ్యమని ఆజ్ఞాపిసాడు. కాని అగడ్తలో నీరులేదని, అందువల్ల మొసళ్లు తిరగడంలేదనీ చెబుతారు. అయితే - వర్షం కురిపించినవారికి కోరిన వరమిసానని ప్రకటిసాడు రాజు.

ఈ వార్త విన్న కాంచన తాను వర్షం కురిపించి విజయుణ్ణి విడిపించాలని ప్రయత్నిస్తుంది. విజయుడు తెచ్చిన చింతామణి ఆమెవద్దనే వున్నది. దాన్ని చేతిలో పట్టుకొని పాటపాడితే వర్షం కురుస్తుంది. దయాళుడు రాజుగా రివ్వబోయే డబ్బు కాశపడి కూతురు కాంచనను దర్బారుకు

తీసుకెళ్తాడు. కాంచన పాట ప్రారంభిస్తుంది. పాటపాడుతూ మణిని జారవిడుస్తుంది. మణి రాజుగారి కిరీటంలో పడుతుంది. పాట మరచి పోతుంది. వర్షంగూడ ఆగిపోతుంది మరి వర్షం కురిపించేదెలా ?

విజయుడు పాటపాడి వర్షం కురిపించగలడని కాంచన రాజుకు చెబుతుంది. రాజు విజయుణ్ణి రప్పించి, అతని కళ్ళముందే అతని తల్లిని హింసిస్తాడు. ఆ దృశ్యం చూడలేక విజయుడు పాటపాడుతాడు. వర్షం కురుస్తుంది. మొసళ్లకు ప్రాణం లేచి వస్తుంది.

కాంచన రాజకుమారి చెలికత్తెగా చేరుతుంది. మణి విషయం చెబుతుంది. రాజకుమారి మంత్రికుమారుని సహాయంతో తన తండ్రి కిరీటంలో పడిన మణిని సంపాదిస్తుంది. తీసుకువచ్చి చెరసాలలో వున్న విజయునికిస్తుంది. ఆ మణిప్రభావంవల్ల గుణవతికి కళ్ళు వస్తాయి. అంతేగాక పోయిన జ్ఞాపకశక్తి వస్తుంది, అప్పుడు చెబుతుంది అసలు రహస్యం. సేనాగ్రామం దగ్గరలో వున్న పెద్దమామిడిచెట్టే తన భర్తఅనీ, విజయుడు గనక ఆ చెట్టు మొదట్లో నిలబడి, ఒక రక్తబిందువు ఆ మణిమీద చిందిస్తే - విజయుని తండ్రికి మానవరూపం లభిస్తుందనీ చెబుతుంది. ఈ రహస్యం చాటునుంచి విన్న మహాసేనుడు, ఆ మణిని తీసుకుని వారిని మళ్లీ బంధిస్తాడు. బంధించడమే గాక - గుణవతిని, విజయుని ఆ చెట్టుకు కట్టివేసి తగులబెట్టమని ఆజ్ఞాపిస్తాడు—ఆ తల్లీ కొడుకులగతి ఏమవుతుంది ? మామిడిచెట్టుగా పడి వున్న గుణసేనుడికి మళ్లీ మానవరూపం లభిస్తుందా ? తెరమీద చూడండి !



★ పాటలు ★

రచన : కొసరాజు　　పద్యం 1　　పాడినది : పి. బి. శ్రీనివాసన్

చిట్టిచీమలు పెట్టిన పుట్టలోన
ఘోర విషపూర సర్పంబు చేరినట్లు
ప్రజలు కష్టించి తెచ్చిన రాజ్యమును
ఖలుడు కబళించి హాయిగా కులుకుచుండ.

రచన : కొసరాజు　　పాట 2　　పాడినది : జానకి, కె ౼ పార్టీ

సుందరనంద కిశోరా - నీ అందము జూపగ రారా
మురళీగానము వినిపించురా- పరవశ మొందగ మురిపించుమురా
సుందర సుకుమారా గోకులమందారా
ముద్దుగార చిన్నినవ్వు చిల్కరించుమోయి
తేనెలూర ఒక్కసారి పల్కరించవోయి
ఏయమ్మ గన్నదో ఏవింత యున్నదో
కన్నార చూచితే చాలూ-మామనసంత నీమీదె వాలు ॥ముద్దు॥
రాజ్యాలకోసం భోగాలకోసం - రక్తమ్ము చిందింపబోము
ఆనేలేదు మోసంలేదు - అన్యాయం మాలోన లేనేలేదు
భాగ్యాల పంటా బంగారు కొండా - భేదాలు లేకుండ చూడు
అహ - మాతోటి చెయిగల్పి ఆడు　　॥సుందరనంద॥

రచన : సముద్రాల　　పాట 3　　పాడినవారు : సుశీల, జానకి

విజయ:- ఆశల ఊయెల ఊగేమా ఆశల ఊయల ఊగేమా
జీవితమే ఆమనిగా కలసి హాయిగా చెలగా పూయాగా
కల్పకం:- చల్లనిగాడుపు వీచేనూ పువ్వుల ముగ్గులు వేసేనూ
విజయ:- ఇలపైదూకే ఏరూ పాలాజాలయపారూ
అంతా చెలిమినికోరూ అంతా చెలిమినికోరూ
చెలిమే అమరం ధారుణిలోనా ఆశలఊయెల ఊగేమా
పిల్లలుమెల్లగ కనుమూయ పిట్టలు పాడును జోలాలి
పొంగేవాగుల చూడు రంగూ చేపలు ఆడు
పొంగేవాగుల చూడు రంగూ చేపల ఆడు

ఇదె మాచదువుల సాలా ఇదె మాచదువుల సాలా
చెలిమే మధురం ధారుణిలోనా
ఆశల ఊయెల ఊగేమా జీవితమే ఆమనిగా
కలసిహాయిగా చెలిమిప్రాయగా ఆశలఊయెలఊగేమా

రచన : కొసరాజు పాట 4 పాడినవారు : పి.బి. శ్రీనివాసన్, కె రాణి

సుందరి:- నిన్నుజూచిమనసుదోచి నిన్నుజూచిచూచి విడిపోదునా
మేధావి:- నిన్నుజూచివెన్నుగాచి నిన్నుజూచిచూచిమఱచిపోదునా
నీవాలైనచూపుల్లోవలపున్నది నీవయ్యారినడకలో కులుకున్నది
సుం:- ఇచ్చకాలుచెప్పకు డపపేవేసి చాటకు నాషోకు
నాజూకు కొండంత చెయ్యకు
మే:-ఇకసిగ్గెలనాముద్దుబాలామణి ఇటురావేల జాగేల రంగులరాణి
సుం:- లోకులుంటారురా పొంచివింటారురా ఏలరాతొందరా
ఓహోహో సుందరా ॥నిన్ను॥

రచన : సముద్రాల పాట 5 పాడినది : జానకి

నగవు చిలుకుమా ! నగవు చిలుకుమా !
చిన్నారిరాజా నామది చల్లగా ॥నగవు॥
రాతిబొమ్మలా నిలవకారణమేమో
నీదు సెరులన్నీ నిలువుదోపు లాయెనా
అలుకా మానయోగమా అభినవరాజశీవియా
తరితీపి విరితేనె విందులు సేతురా
నవ్వీన ముత్యాలు ధరనురాలునా
చివురుకెమ్మోవి చిలుక కొరికివేయునా
తరుగని వుదరశూలయో ననుగని పగలుపోయెదో
అంజూర దానిమ్మ కానుక సేతురా ॥నగవు॥

రచన : కొసరాజు పాట 6 పాడినది : పి. బి. శ్రీనివాసన్

జాతక బలమే బలమయ్యా
గ్రిహములలోగల మహిమయ్యా ॥జాతక॥

గణితశాస్త్రముల సారమిదయ్యా
చదువుల అనుభవ సత్యమిదయ్యా ॥జాతక॥
మలపను ప్రభువుగ మార్చుగదయ్యా
మూఢుని జ్ఞానిగ తీర్చుగదయ్యా
పేదకు పెన్నిధి తెచ్చుగదయ్యా
పందకు పౌరుష మిచ్చుగదయ్యా
ఆడిందాటగ ఆడించునయా
కదలని గుజ్జుము నురికించునయా ॥జాతక॥

రచన : సముద్రాల పాట 7 పాడినది : శీర్గాలి గోవిందరాజన్

పసందైన పాటయిదే - చెవికి
వినుకూ కనానీయనీ వినవినతీయని
రుచి నించి మది కరంచి రవించు ॥పసందైన॥
పలుకుల హాయికి తరువులు చివురింప
నడకలతీవి మనసునటియింప-మురియజేసిశాపతాపమారిచి
మధుర రూపమొసగి ఆడించు ॥పసందైన॥
జోలల నాలించు పసిపాపలు - తల
ఊగించి ఆడే ఫణిరాజులు
యోగము నెరిగిన పండితులు - లయ
రాగము తెరుగని పామరులు
మైమరచి మా విశాలాంధ్ర దేశ
సుమవనాళి కోకిలాళి పాడెడు ॥పసందైన॥

రచన : కొసరాజు పాట 8 పాడినది : కోమల

రాకు రాకు రాకు మాజోలి కింక రాకు
సీటాకుటీకులన్నీ తెలిసిపోయె నేడు మాకు ॥రాకురాకు॥
పంతమేల నీకు వేషాలు చూపరాకు ॥రాకురాకు॥
దిక్కుతెలియక నిలచెదవా ఆటిరాక మాటలేక
వన్నెలాడి చిన్నబోయి వగచెదవా ॥రాకురాకు॥

రచన : సముద్రాల పాట 9 పాడినది : సుశీల

అమ్మా ! కానజాలవా యీకఠిన దృశ్యమూ
కనుతెరువుమ్మా అమృతవర్షిణీ -
వరుణా ! రావయా - ఓ వరుణా రావయా
కరువుమాయ కుంభవృష్టి కురేయుచు ॥వరుణా॥
భూపతి నీతిని నేరకపోతే నింగివంచన చేయగనౌనా
కూటికైనను లేని పేదలు ఘోడుఘోడునా చూచేవా ॥వరుణా॥
సుజనులుబ్రతుకా వానకురిసిన ఊరు బ్రతికేనన్నది పొల్లో
పైరుపంటలు పెంపుచేయగ నీరుగాకిక వేరేదో ॥వరుణా॥
ఇల దున్ని బ్రతుకు ప్రజపాటుచూచి
తెలిమొయిలునలుపువహించగాజలమూధరించి మేఘాలుమించి
ఇలపైనవ్రాలి ముంచగా తొలికారుమెఱుపు నటించగా
ఫెళఫెళ ఉఱుము ధ్వనించగా ధరాతల ఫలించగా
ప్రమోదాన ప్రజాపాళి నటించగ ॥వరుణా॥

రచన : సముద్రాల పాట 10 పాడినది : రాజేశ్వరి, పద్మ పార్టీ

తొలగెనునేడే నిరంకుశరాజ్యం వెలసెను ప్రగతిప్రజారాజ్యం
పిల్లలు తెచ్చిన చల్లనిరాజ్యం ఎల్లరుకోరే రామరాజ్యం
దున్నేవారిని ధూళిగనెంచే దుష్టులదమ్మూ దులిపేస్తాం
కొట్టరా ఢంకా........
వినాశకారుల ఉచ్చులనుంచీ అమాయికులనూ విడిపిస్తాం -
నేడే విడిపిస్తాం - కసాయిమనసుల కల్మషమంతా
ప్రియానమేమూ కడిగేస్తాం - కొట్టరా ఢంకా....
జనాన్నిపీల్చే దరిద్రభూతం అన్నపూర్ణకూ బలిచేస్తాం-మా
సమాధియైనా సంపదత్రవ్వి
సమముగ ప్రజకూ పంచేస్తాం - కొట్టరాఢంకా....

.. శు భ ం ....

నేపథ్యగాయకులు	- పి. బి. శ్రీనివాసన్, జమునారాణి శీర్గాళి గోవిందరాజన్, సుశీల, జానకి, కె. రాణి, కోమల, పద్మ, రాజేశ్వరి.
ఛాయాగ్రహణ దర్శకత్వం	- డబ్ల్యు. ఆర్. సుబ్బారావు
ఛాయాగ్రహణం	- ఎమ్, కర్ణన్
శబ్దగ్రహణ దర్శకత్వం	- పి. వి, కోటేశ్వరరావు
శబ్దగ్రహణ [మాటలు]	- డి. వి, నాథన్
కూర్పు	- ఆర్. దేవరాజన్
సహాయకులు	- వి. పి. కృష్ణన్, ఆర్. షణ్ముగం
మేకప్	- హరిబాబు, శ్రీనివాసన్, పి. కృష్ణరాజు
ఆర్టు	- వర్తూర్ కర్
నృత్యం	- బి. జయరాం, మాధవన్
దుస్తులు, అలంకరణ	- ఎమ్. రాధ, ఆర్. బాలు
స్టంటు	- తూత్తుకుడి. ఎస్. అరుణాచలంపార్టి
స్టిలున్	- ఆర్. వెంకటాచారి
పబ్లిసిటి	- జి. హెచ్. రావు
స్టూడియో	- భరణి [వీనస్. ఏ. ఎల్. ఎస్. ప్రొడక్షన్సు
స్టూడియో ఎక్సిక్యూటివ్	- డి, కృష్ణస్వామి మొదలియారు
ప్రొసెసింగు	- విజయా లేబరేటరీ By వి. డి. సుందరం
వర్ణచిత్రం	- ఫిల్మ్ సెంటరు, బొంబాయి

ఆంధ్ర ప్రజానీకానికి
అమూల్యమైన కానుక

పద్మిని పిక్చర్స్ వారి
తదుపరి చిత్రం

శ్రీకృష్ణదేవరాయలు

ప్రముఖతారాగణంతో ఆనాటి విజయనగర సామ్రాజ్య
వైభవాన్ని, కన్నుల పండువుగా చిత్రించే అపూర్వ కళాసృష్టి.



నిర్మాత
దర్శకుడు : బి.ఆర్. పంతులు